# న్యాయ వ్యవస్థ అన్యాయ తీర్పులు–శిక్షలకు వ్యతిరేకంగా గొంతెత్తండి, సవాలు చేయండి

## న్యాయ వ్యవస్థ అన్యాయ తీర్పులు–శిక్షలకు వ్యతిరేకంగా గొంతెత్తండి, సవాలు చేయండి

సెప్టెంబర్ 13 కామ్రేడ్ జతీన్‌దాస్ సంస్మరణ దినం. ఎవరీ జతిన్‌దా? 87ఏళ్ళ క్రితం లాహోర్ జైలు (వర్తమాన పాకిస్తాన్)లో 64 రోజుల నిరవధిక నిరాహార దీక్ష జరిపి అసువులు బాసిన జాతీయ విప్లవకారుడు కా. జతీన్‌దాస్‌ను ఈనాడు మనం ఎందుకు స్మరించుకుంటున్నాం! కా. జతీన్‌దా బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడిన జాతీయ విప్లవకారులలో ఒకరు. ఆయన నేటికీ దోపిడీ అన్యాయాలపై నెత్తుర్లు మండే యువతకు ఆదర్శమైన గొప్ప విప్లవకారుడు. కా. భగత్‌సింగ్ సహచరులలో ఒకరు. జతీన్‌దా నిజాయితీ కలిగిన నిస్వార్థ దేశ భక్తుడు. ఆయన బ్రిటిష్ హాయంలో రాజకీయ ఖైదీల హక్కుల కోసం పోరాడి కటకటాల మధ్య ఖాకీల దుశ్చర్యలను, దౌర్జన్యాలను మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొన్నాడు. పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టుకోకుండా ప్రాణాలు కోల్పోయిన ధీరోధాత్తుడాయన. నేడు ఆయనను స్మరించుకోవడం అంటే వర్తమాన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలోనూ, జైలు బంధీ కామ్రేడ్స్‌కు మద్దతుగా మరింత దృఢంగా పోరాడడానికి నడుం బిగించడమేనంటూ అందుకు సిద్ధం కావాలంటూ, ప్రత్యేకించి దేశవ్యాప్తంగా జైళ్ళల్లో ఉన్న రాజకీయ ఖైదీలందరినీ వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండు చేస్తూ ఉద్యమించాలని మా పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) విప్లవ ప్రజలకు పిలుపునిస్తున్నది. మున్నెన్నటి కన్నా ప్రస్తుతం ఆ తెగింపుకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతగానో ఉంది.

ఈ సహస్రాబ్ద ప్రారంభం నుండి సామ్రాజ్యవాదులు ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదులు 'వార్ ఆన్ టెర్రర్' (ఉగ్రవాదంపై యుద్ధం) అంటూ ప్రకటించి ఎడతెరపి లేకుండా పోరాటకారులపై దాడులు చేస్తున్నారు. సామ్రాజ్యవాద దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతోన్న దేశభక్తులను, విప్లవకారులను, పోరాటకారులను ఉగ్రవాదులంటూ వారిని అనేకవిధాలుగా వేదిస్తూ, హింసిస్తూ చెరసాలలో అందులోనూ ఒంటరి సెల్‌లలో ఒళ్ళంతా సంకెళ్ళు బిగించి బంధిస్తున్నారు. సామ్రాజ్యవాదుల ఆధిపత్యంలో జరిగే ప్రతి సమావేశంలో ఉగ్రవాదంపై పోరు ఒక ముఖ్య ఎజెండాగా ఉంటున్నదనీ నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రస్తుతం సామ్రాజ్యవాద చైనాలోని షియామన్ పట్టణంలో జరుగుతోన్న బ్రిక్స్ దేశాల సమావేశ ఎజెండాలోనూ అదే విషయం ప్రముఖంగా చర్చించడం అందుకు ఒక ఉదాహరణ. గత అమెరికా అధ్యక్షుడు బుష్ నుండి వర్తమాన సోషల్ సామ్రాజ్యవాద చైనా అధ్యక్షుడు షి జింగ్ పింగ్ వరకు నిజమైన ఉగ్రవాదులందరికీ ముచ్చెమటలు పట్టిస్తోంది ఇదే సమస్య. అమెరికా ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ప్రజలను ముఖ్యంగా నల్లజాతి ప్రజలను ఖైదు చేసింది.



రుజువై అన్యాయంగా ఇంకా కటకటాల వెనకే మగ్గుతోంది. ఈ తప్పుడు కేసులన్నీ విప్లవకారుల విడుదలను అడ్డుకోవడానికి మోపబడుతున్నవేనన్నది వాస్తవం. విప్లవకారులు చేయని నేరాలకు సాక్ష్యాలు లేకుండానే లేదా దొంగ సాక్ష్యాలతో విదించబడిన శిక్షలు అనుభవిస్తున్నారు. ఇక రెండవది ఒకే విషయానికి సంబంధించిన రెండు శిక్షలను వేర్వేరుగా కాకుండా ఏకకాలంలో అమలు చేయకపోవడాన్ని సవాలు చేయాల్సిన అవసరం ఉంది. కా. శాంతిప్రియపై ఆయుధాల కేసులో ఏడేళ్ళు, ఇంట్లో సీడీ దొరికిందన్న కేసులో పదేళ్ళు శిక్ష విధించారు. ఆయుధాలు, సీడీ పోలీసులకు ఆమె ఉంటున్న ఇంట్లోనే పోలీసుల సోదాలో దొరికాయని ఆరోపించారు. మొదటిసారి సోదా చేసి, ముద్దాయిని జైళ్ళో పెట్టిన తరువాత 15 రోజులకు రెండవసారి సోదా చేసి సీడీ దొరికిందని మరో కేసు పెట్టారు. ఇలా పోలీసులకు ఆ ఇల్లు ఎన్నిసార్లు సోదా చేస్తే అన్ని 'అభ్యంతరకర' సామానులు సృష్టించబడి దొరుకుతూనే ఉంటే, అన్నింటిపై విడివిడి కేసులు పెడుతుంటే ఇక న్యాయమూర్తులు చేయాల్సింది శిక్షలు వేయడమేనా? ఒకేసారి పోలీసు సోదాలో ఇంట్లో ఉన్న అన్ని వస్తువులు ఎందుకు దొరకడం లేదంటూ న్యాయమూర్తులు వివేచన చేయాల్సినపని లేదా? ఇది న్యాయవాదులు చేపట్టాల్సిన మరో ముఖ్యమైన అంశం. ఇలాంటివి ఎన్నెన్నో సమస్యలను న్యాయాలయాలలో సవాలు చేసి నిర్దోషులైన ముద్దాయిలకు అండగా నిలిచి వారి విడుదలకై నడుం బిగిస్తారని న్యాయవాదులకు మా విజ్ఞప్తి.

**అభయ**

**అధికార ప్రతినిధి**

**కేంద్రకమిటి**

**సీపీఐ (మావోయిస్టు)**

మహిళలు ఉన్నారు. జైలులోనే పుట్టిన చైతే కూతురు ఈ దోపిడీ వ్యవస్థలో తల్లితోపాటు 14 సంవత్సరాలుగా ఏ నేరం చేయకుండానే శిక్షను అనుభవిస్తూ ఎదుగుతోంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నాయకులలో ఏడు పదులు దాటిన జయపాల్‌దాదా జగదల్‌పూర్ జైలులో ముద్దాయిగా ఉంటే, భూపేస్‌దా, కోబడ్‌గాంధీ లాంటి సీనియర్ సిటిజన్‌లు ఇతర జైళ్ళల్లో యేళ్ళ తరబడిగా మగ్గుతున్నారు. సుమిత్‌దా, జస్‌పాల్‌జీ, మద్కం గోపన్న, ఆశుతోష్, సాధనాల ఆర్‌కె. నారన్న, విజయక్క, వారణాసి సుబ్రహ్మణ్యం మొదలైన పార్టీ నాయకులు ఎందరో జైళ్ళలో దృఢంగా నిలిచి విప్లవ జెండాను ఎత్తిపడుతున్నారు. ఇంక్విలాబ్-జిందాబాద్ అంటూ నినదిస్తున్నారు. జైళ్ళను విప్లవ పాఠశాలలుగా, ప్రజా పోరాట కేంద్రాలుగా నిలుపుతున్నారు. తమను రాజకీయ ఖైదీలుగా గుర్తించాలనే ప్రధాన డిమాండ్‌తోపాటు జైలు మాన్యువల్ ప్రకారమైనా కనీస వసతులు కల్పించాలనీ మీ రాజ్యాంగాన్ని మీరు అమలు పరచడంటూ, మీరు రాసుకున్న పౌరుల ప్రాథమిక హక్కులను, ఉల్లంఘించకూడదంటూ న్యాయమైన పోరాటాలు జరగని జైళ్ళంటూ దేశంలో లేకుండా పోయాయి. దేశ వ్యాప్త జైళ్ళలో గత ఏడేళ్ళుగా మావోయిస్టు పార్టీ కార్యకర్తలు సోదర ఖైదీలతో కలసి ప్రతియేటా సెప్టెంబర్ 13 జతీన్‌దా అమరత్వ దినాన్ని హక్కుల పోరాట దినంగా జరపుకుంటున్నారు. వారి బేషరతు విడుదలకై యావత్ విప్లవ ప్రజా పోరాడాల్సిందిగా, సెప్టెంబర్ 13ను రాజకీయ ఖైదీల విడుదలకై పోరాట దినంగా పాటించాల్సిందిగా మా పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది.

**ప్రజా న్యాయవాదులకు విజ్ఞప్తి :**

దేశంలోని వివిధ కోర్టులలో తప్పుడు కేసులతో విచారించబడుతున్న వారికి అండగా నిలిచి వారి విడుదల కోసం శాయశక్తులా కృషి చేస్తున్న మీకు మా పార్టీ ముందుగా విప్లవాభినందనాలు తెలుపుకుంటున్నది. ఈ క్రమంలో మీలో ఎందరో న్యాయవాదులను సహితం కటకటాల వెనక్కితోస్తున్న అనుభవం ఇటీవల సుక్మా జిల్లాలో ఎదురయింది. జైలుపాలైన న్యాయవాదులు మరింత దగ్గరగా ఖైదీల బాధలు తెలుసుకోగలిగారు. మీరు వారి విడుదలకై మరిన్ని న్యాయపోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఏనాటికానాడు పెరుగుతోంది. వీటిలో మొదటిది. జైలులో యేళ్ళ తరబడిగా ఉంటున్నారు. ఎన్నటికీ విడుదల కాకుండా ఉండడానికి వారిపై తడవ, తడవకు కొత్త కేసులు మోపుతూ బెయిల్ పైనైనా విడుదల కాకుండా, విడుదలైన ప్రతిసారి గేట్ల ముందే పదేపదే అడ్డుకుంటున్న విషయం మారెరిగినదే. ఒక ముద్దాయి అరెస్టయిన వెంటనే అతడు/ఆమెపై మోపబడి ఉన్న అన్ని కేసులను ఒకేసారి తెలిసేలా పోలీసులను కోర్టులు ఆదేశించాలి. కానీ అలా చేయడం లేదు. అందుకు మీరు పోరాడాలి. పోలీసులు అనుసరిస్తోన్న కక్ష్య సాధింపు చర్యల ఫలితంగా గత 11 సంవత్సరాలలో తడవ తడవకు కొత్త కేసులను పోలీసులు ముందుకు తెస్తుండడంతో ఇప్పటికీ 150కి పైగా కేసులలో కా. నిర్మల నిర్దోషిగా వీరిలో అత్యధికులను ఉగ్రవాదం పేరుతోనే బంధించింది. ప్రపంచంలోనే తొట్టతొలిసారిగా హిరోషిమా, నాగసాకీ (జపాన్)లలో అణుబాంబులను ప్రయోగించి లక్షలాది ప్రజలను పొట్టన పెట్టుకుని, అంగవికలురును చేసిన అమెరికా ఉగ్రవాదం గురించి ప్రపంచంలో తెలియందెవరికి? గౌతనామబే జైలు యాతనలు సామ్రాజ్యవాదుల నిజ స్వరూపాలను వెల్లడించడం లేదా? అయినప్పటికీ (ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా పోరాటాలు తీవ్రమవుతున్నాయి. ఇటీవల జర్మనీలోని హెంబర్గ్ పట్టణంలో లక్షలాది మంది జీ-20 దేశాల సమావేశాన్ని వ్యతిరేకిస్తూ తమ తీవ్ర నిరసనను తెల్పడం అందుకు ఒక ఉదాహరణగా చెప్పవచ్చు).

మన దేశంలో గత మూడేళ్ళుగా కాషాయ ఉగ్రవాద శక్తుల పాలన జోరుగా కొనసాగుతోంది. గ్రామ సర్పంచు నుండి దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడి వరకు ఆ సంతతికి చెందిన వారినే ముందుకు తేవడం జరిగిపోతోంది. దేశ ప్రజల జీవన్మరణ సమస్యలన్నీ కనీస ప్రస్తావనకైనా రాకుండా చేస్తూ ఏ దేశమేగినా, ఎందుకాలిడినా మోదీ అండ్ కంపెనీ ఉగ్రవాద సమస్యనే ముందుకు తెస్తూ కాలం గడిపేస్తున్నారు. దేశంలో మోదీ ప్రభుత్వం చేపట్టిన సర్జికల్ స్ట్రయిక్ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల పీక నులమడానికే అనుకోవాలట. మోదీ ప్రకటించిన వినోటీకరణ వెనుక దేశంలో తీవ్రతరమవుతోన్న ఉగ్రవాదాన్ని అరికట్టడం కూడా ఒక ముఖ్య కారణం అని ఆయన అనడం ప్రజలు నమ్మాలట. తుదకు దేశంలో ఘోరమైన రైలు ప్రమాదాలు జరుగుతూ పదుల కొద్ది ప్రయాణీకులు ప్రాణాలు కోల్పోతూ, ఎందరెందరో గాయపడుతోన్న దుర్ఘటనల వెనుక ఉగ్రవాదుల కుట్రలే కారణమంటున్నారు. అదీ జనం నమ్మాల్సిందే. ఇక ఇప్పుడు నవ భారతానికి సమాలోచనలు జరపుతామంటూ 2022 వరకు దేశాన్ని నూతన భారతంగా మల్చడానికి 'పట్టుదలతో ప్రాప్తి' (సంకల్ప్ సే సిద్ధి)కి నడుం బిగించమంటున్నది మోదీ అండ్ కంపెనీ! మోదీ పాలనలో 'ఎమ్ఏఎన్' (మోహన్ భగావత్, అమిత్‌షా, నరేంద్ర మోదీ) మాన్ విధానాలతో కరుడు కట్టిన కాషాయ నేరగాళ్ళంతా కటకటాల నుండి బయటకు వస్తుంటే నిజమైన దేశ భక్తులు, ప్రజాస్వామిక వాదులు, పోరాటకారులు, విప్లవకారులు, విప్లవ ప్రజలు జైళ్ళ పాలవుతున్నారు. దేశ చరిత్రలో ముస్లిం మైనారిటీ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేని బాబ్రీ మసీదు కూల్చివేత (1996) కరసేవకులంతా రెండు దశాబ్దాలు గడిచిపోయినా కటకటాలు లెక్క పెట్టిందే లేదు. 2007 సంఝౌతా ఎక్స్‌ప్రెస్ దహనకాండ, 2008 మాలేగాం పేలుళ్ళలోని గజ నేరగాళ్ళు ప్రజ్ఞా ఠాకూర్ అస్మితానంద్ లాంటి వాళ్ళు సాక్ష్యాలు 'కరువై' నిర్దోషులవుతున్నారు. ఇవన్నీ మోదీ పాలనకు ఆవశ్యం. ఆయన తలపెట్టిన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం 'మేక్ ఇన్ ఇండియా' దానికి తోడ్పడే స్కిల్ ఇండియా, వాటికి సేవలందించే స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియాలను అర్థం చేసుకోకుండా మోదిత్వ విధానాలు అంతు పట్టవు. ఈ విధానాలకు రంగులద్దే స్వచ్ఛ భారత్, స్మార్ట్ సిటీలు బోధ పడవు. స్వచ్ఛ భారత్‌కు ఇప్పుడు స్వస్థ భారత్‌ను జోడించారు.

నోరు విప్పితే వెలువడే మోది అపార దేశభక్తి పేద ప్రజలపై ఎనలేని ప్రేమ, అవినీతిపై యుద్ధం, కార్చే మొసలి కన్నీళ్ళు, అంకిత భావం, సేవా తత్పరతలోని అసలు వాస్తవాలను తెలుసుకోవడానికి పెద్ద అపరాధ పరిశోధనల అవసరమేమీ లేదు. కానీ మోదీ గెలుపుకు వేలకోట్ల డబ్బులను ఖర్చు పెట్టిన అదానీ, అంబానీ, జిందల్, మిత్తల్, ఎస్సార్ లాంటి కార్పోరేట్ శక్తులను గుర్తు చేసుకుంటే చాలు. తన సహచరులందరినీ మించి ప్రసార, ప్రచార సాధనాలను దుర్వినియోగపరుస్తున్న మోదీ అండ్ కంపెనీల వెనుక నిల్చిన ఘరానా శక్తులు వాళ్ళే. ఈ నిజాలు ప్రజలకు వెల్లడి కానీయకుండా ఉండడానికే వారి విశుద్ధ 'ఉగ్రవాదం'పై పోరు. ఇవన్నీ చూస్తుంటే ఓ సందర్భంలో లెనిన్ మహాశయుడు చెప్పిన 'చేదు నిజాలైనా, పచ్చి నిజాలకు దూరంగా కలల మిథ్యా ప్రపంచపు ఎత్తులకు వెళ్ళి దాక్కొంటాయి' అన్న విషయం గుర్తొస్తుంది.

నిజానికి ఈనాడు దేశంలో అన్నిచోట్ల ప్రజలు తమ సమస్యలపై చాలా మిలిటెంట్‌గా ముందుకు వస్తున్నారు. మహారాష్ట్రలో లక్షలాది రైతాంగం తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కావాలనీ రోడ్ల మీదికి వచ్చి రాష్ట్రంలోని అనేక మార్కెట్లకు సరుకులు చేరకుండా స్థంబింపజేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో రైతాంగ పోరాటాలు పాలకులను ఖంగు తినిపించాయి. వాళ్ళ ఆగ్రహం ఎంతవరకు వెళ్ళిందంటే తాము తుపాకులు పట్టడానికైనా వెనుకాడమంటూ బహిరంగంగా ప్రకటించడం గమనార్హం. పాటిదార్లు, జాట్‌లు, మరాఠాలు, కాపులు ఇంకా వివిధ వ్యవసాయ శ్రేణులకు చెందిన ప్రజల దీర్ఘకాల సమస్యల పర్యవసానంగా వారు ఎదుర్కొంటున్న వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించడానికి వారికి సరైన మార్గాన్ని చూపలేని పాలక వర్గాలు ఆ శ్రేణుల ప్రజల ముందు ముఖ్యంగా యువత ముందు రిజర్వేషన్‌లు లాంటి డిమాండ్లు పెడుతూ వారిని పక్కదార్లు పట్టిస్తున్నారు. 'మాన్' విధానాలతో ఉన్న ఉద్యోగాలు ఊడిపోవడమే తప్ప నూతన ఉద్యోగాలు మృగమరీచకలనడం గత మూడేళ్ళ వాస్తవాన్ని ఉ టంకించడమే అవుతుంది. 'మాన్' విధానాలతో సమాజంలో బ్రాహ్మణీయ నేరగాళ్ళు సంఖ్య పెరిగిపోతూ సర్వత్రా వివిధ రూపాలలో, వివిధ పేర్లతో హిందుత్వ అరాచకం ప్రబలుతోంది. గోరక్షకులు, వారి మాబ్‌లించింగ్ ప్రజలలో భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి. దేశంలో కటకటాల వెనుక ఉండాల్సిన కాషాయ ఉగ్రవాద శక్తులు 56 ఇంచుల ఛాతీ విరుచుకుని ఊరేగుతున్నారు. దేశ భక్తులను, ప్రజాస్వామ్య శక్తులను, లౌకికవాదులను, ప్రజాహిత శక్తులను హింసిస్తున్నారు, వేదిస్తున్నారు, హతమారుస్తున్నారు. ఇది నేటి దేశ చిత్రణ. వీటిని అర్థం చేసుకోవడానికి, సెప్టెంబర్ 13ను రాజకీయ ఖైదీల బేషరతు విడుదలకై పోరాటదినంగా పాటించడానికి విడదీయరాని సంబంధం ఉంది. వర్తమాన దేశ రాజకీయ పరిస్థితులు, వాటికి మూలమైన పెట్టుబడిదారి సామ్రాజ్యవాద, ఆర్థిక విధానాలు లోతుగా, సమగ్రంగా అర్థం చేసుకోకుండా వాటిని నిలబెడుతున్న సైన్యం, కోర్టులు, జైళ్ళు అర్థం కావు. అవి అర్థం కాకుండా బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించలేరు.

కామ్రేడ్ జతీన్‌దాసును గుర్తు చేసుకోవడం అంటే, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలలో దృఢంగా నిలబడడమేనని ముందే చెప్పుకున్నాం. మన దేశంలో ఆ పోరాటాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయి. వాటన్నింటిలో దేశ ప్రజలు ముఖ్యంగా రైతాంగం, ఆదివాసులు కొనసాగిస్తున్న విస్థాపన వ్యతిరేక ఉద్యమాలు అగ్రభాగాన నిలుస్తాయి. ఆ వరసనే బ్రాహ్మణీయ హిందుత్వ భావాజాల వ్యతిరేక పోరాటాలు దేశవ్యాప్తంగా సాగుతున్నాయి. న్యాయమైన ప్రజా పోరాటాలన్నింటికీ గత ఐదు దశాబ్దాలుగా నాయకత్వం వహిస్తుండడం లేదా సమర్థిస్తూ సంఘీభావం ప్రకటిస్తోన్న మావోయిస్టు శక్తులను ఏ యేటికాయేడు లక్ష్యంగా పెట్టుకుంటూ దోపిడీ పాలక వర్గాలు అనుసరిస్తోన్న అణచివేత విధానాలకు దేశంలోని వందలాది జైళ్ళు అద్దం పడుతున్నాయి.

దేశంలోని రాయపూర్, బిలాస్‌పూర్, జగదల్‌పూర్, నాగపూర్, అమరావతి, చంద్రపూర్, సికింద్రాబాద్, చర్లపల్లి, విశాఖపట్నం, కోరాపుట్, బరంపురం, రాంచీ, జహనాబాద్, చైబాసా, భోపాల్, కలకత్తా జైలులతో సహా దేశ రాజదానిలోని తీహార్ జైలు నుండి దేశంలోని మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలలో మొదటి శ్రేణిలో గణించబడుతోన్న సుక్మా జిల్లా జైలు వరకు వందలాది జైళ్ళలో మావోయిస్టు పార్టీ నాయకులు, విప్లవ ప్రజా సంఘాల కార్యకర్తలు, జనతన సర్కార్ల ప్రముఖులు, విప్లవ ప్రజలు వందల సంఖ్యలో ఉన్నారు. వీరిలో దీర్ఘకాలంగా ఉంటున్నవాళు ్ళ అనేకమంది ఉన్నారు. ఎందరెందరో కనీస విచారణకైనా నోచుకోకుండా అండర్ ట్రయల్స్‌గానే జైళ్ళలో మగ్గుతున్నారు. కఠిన కారాగార శిక్షలతో, జీవిత ఖైదీలుగా మగ్గుతున్నవారు పదుల సంఖ్యలోనే ఉంటారు. వీరిలో స్త్రీలు, పురుషులు ఉన్నారు. బీహార్‌లోని ముంగేరు జిల్లా కోర్టు ఇటీవల ఐదుగురు విప్లవ కార్యకర్తలకు మరణ శిక్ష విదించింది. ఇటీవలనే దంతేవాడ జిల్లా కోర్టు మావోయిస్టులకు లేథ్ మిషన్ అమ్మారనే నెపంపై దొంగ సాక్ష్యాలతో అన్యాయంగా 8 మందికి పదేసి సంవత్సరాలు జైలు శిక్షను విదించింది. నేరస్థ న్యాయ వ్యవస్థ వెలువరించిన అన్యాయ తీర్పులతో శిక్షలు అనుభవిస్తున్న వారిలో ఢిల్లీ విశ్వ విద్యాలయ ప్రొఫెసర్, విప్లవ ప్రజాసంఘ నాయకుడు, 90 శాతం అంగవికలుడు సాయిబాబా మొదులుకుని గడ్చిరోలి జిల్లా మూరెవాడ గ్రామ మూలవాసీ యువకుడు పాండు నరోటి, కాంకేర్ జిల్లా బాందే వ్యాపారి బాబూలాల్ శర్మ వరకు అనేక మంది ఉన్నారు. దేశంలోనే ఏ మహిళపై మోపనవన్నీ తప్పుడు కేసులు మోపబడి దశాబ్దానికి పైగా జగదల్‌పూర్ జైలు కటకటాల నుండి అనేక కోర్టులకు తిరుగుతోన్న విప్లవకారిణి కా. నిర్మల, దీర్ఘకాల కారాగార శిక్ష అనుభవిస్తోన్న కా. శాంతిప్రియ, పద్మ జీవిత ఖైదు శిక్షతో గత 14 సంవత్సరాలుగా నాగపూర్ జైలులో అన్యాయంగా శిక్ష అనుభవిస్తోన్న భామ్రాగఢ్ తాలుకా మల్లం పూడూర్ మూలవాసి మహిళా చైతే పల్లో లాంటి